# నన్నయ భారతాంధ్రీకరణ

తెలుగు సాహిత్యంలో "ఆదికవి" నన్నయ. నన్నయ క్రీ.శ.11వ శతాబ్దికి చెందిన కవి. వాల్మీకి సంస్కృతంలో రచించిన మహాభారతాన్ని తెలుగులో అనువదించిన కవిత్రయం (ముగ్గురు కవులు) లో మొదటివారు నన్నయ. మహాభారతం తెలుగులో తొలి కావ్యంగా ప్రసిద్ధి చెందింది. మహాభారతం తెలుగు సాహిత్యంలో ఎంతో సాహితీపరమైన విలువ కలిగిన మహాకావ్యం.

నన్నయ సంస్కృతంలో తొలి తెలుగు వ్యాకరణ గ్రంథమైన ఆంధ్ర శబ్ద చింతామణి రచించారు.
నన్నయ ఆదికవి, శబ్దశాసనుడు, వాగనుశాసనుడు అన్న పేర్లతో కీర్తిగాంచారు. నన్నయ్య సంస్కృత, ఆంధ్రభాషలో ప్రావీణ్యుడు.

నన్నయ వేంగిదేశాన్ని పరిపాలించిన రాజనరేంద్రుని ఆస్థాన కవి. రాజరాజనరేంద్రుని కోరిక మేరకు నన్నయ ఆంధ్ర మహాభారతాన్ని అనువదించారు.

భారత రచనలో నన్నయకు తన సహాధ్యాయి అయిన నారాయణభట్టు సహకరించారు. నారాయణ భట్టు ఆంధ్ర , పైశాచిక ,కర్ణాట భాషలందు ప్రావీణ్యుడు.

నన్నయ్య మహాభారతంలో ఆది, సభా పర్వాలను,అరణ్య పర్వంలో చతుర్ధాశ్వాసం లో 142వ పద్యం వరకు రచించారు. నన్నయ తెలుగుకవిత్వానికి విశిష్టమైన మార్గాన్ని నిర్దేశించారు. తరువాత కవులందరూ నన్నయ్య అడుగు జాడలను అనుసరించారు.

నన్నయ మహాభారతాన్ని "శ్రీవాణీ గిరిజాశ్చిరాయ----" అనే శ్లోకంతో మొదలుపెట్టి ధర్మ తత్వజ్ఞులకు ధర్మశాస్త్రంగా , ఆధ్యాత్మిక వేత్తలకు వేదాంత గ్రంథం గా, నీతి విచక్షణులకు నీతి శాస్త్రంగా, కవులకు మహాకావ్యంగా లాక్షణికులలకు సర్వ లక్ష్య సంగ్రహంగా, పౌరాణికులలకు పురాణంగా కనిపించేటట్లుగా మహాభారత రచన చేశారు. నన్నయ మహాభారతాన్ని అద్భుతమైన శైలితో, చక్కటి భాషతో అలంకారాలతో, పాత్రోచితమైన సంభాషణలతో, వర్ణనలతో రచించారు.

<u>భారతాంధ్రీకరణ విధానం:</u>

నన్నయ్య వ్యాసభారతాన్ని విశ్వానికి శ్రేయస్సును కలిగించేదిగా మహాకావ్యంగా అనువదించారు. మూలంలో అవసరం లేని, పెద్దవిగా ఉన్న ఘట్టాలను తగ్గించి అనువదించారు. ప్రధాన కథకు సంబంధంలేని కథలను చిన్నవి చేసి ప్రసన్నతను సాధించారు. మూలంలో ఉన్న ఘట్టాలను కథాపరంగా అవసరమైన వాటిని పెంచి భారత రచన చేశారు. నన్నయ కొన్ని సందర్భాలలో మూలంలో ఉన్న భావాలను యధాతధంగాను, మరికొన్ని సందర్భాలలో కొన్ని భావాలను పూర్తిగా తొలగించి రచన చేశారు. నన్నయ పూర్వకవులను స్తుతించారు .వారి యొక్క మధుర భావాలను అనువదించారు.
భారతాంధ్రీకరణలో ఆయన మూడు లక్షణములు పాటించారు. అవి:
1.ప్రసన్న కథాకలితార్థయుక్తి
2.అక్షర రమ్యత
3.నానా రుచిరార్థ సూక్తి నిధిత్వము
-అని కింది పద్యంలో ప్రత్యేకముగా చెప్పుకొన్నాడు.

సారమతిం గవీంద్రులు ప్రసన్నకథాకలితార్థయుక్తి లో
నారసి మేలున, నితరు లక్షరరమ్యత నాదరింప, నా
నారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు తెనుంగునన్ మహా
భారత సంహితా రచనా బంధురుడయ్యె జగద్ధితంబుగన్.

<u>ప్రసన్న కథా కలితార్థయుక్తి :</u>

నన్నయ్య కవితా రీతుల్లో ప్రసన్న కథాకలితార్థయుక్తి అనేది ప్రధాన లక్షణం. ప్రసన్న కథాకలితార్థయుక్తి అనగా ప్రసన్నమైన కథలతో కూడినది అని అర్థం. నన్నయ్య ప్రధాన కథకు
భంగం కలగకుండా ప్రసన్నమైన కథలతో భారత రచన చేసి సహృదయుల మెప్పు పొందాడు.
<u>ఉదాహరణ</u> : కచ దేవయాని కథ
దేవయాని కచుని వివాహం చేసుకోమని కోరినట్లు మూలంలో ఉండగా నన్నయ్య దానిని
"నీవు బ్రహ్మచారి వి వినీతుడ నేను కన్యకన్-------------"
అనే పద్యం లో తెలిపారు. ఇలాంటి కథలు భారతంలో అనేకం ఉన్నాయి.

<u>అక్షరరమ్యత:</u>

మృదువైన పదాలను నేర్పుగా కూర్చడమే అక్షర రమ్యత. అక్షర రమ్యత పాఠకులను ,శ్రోతలను పరవశుల్ని చేస్తుంది .ఇది శబ్ద శక్తికి సంబంధించినది
<u>ఉదాహరణ:</u> వినత కద్రువ లు సముద్రతీరంలో లో ఉన్న తెల్లని గుర్రాన్ని చూసిన సందర్భంలో నన్నయ అక్షర రమ్యత ను పాటించారు.
"వివిధోత్తుంగ ఘట్టన--------"
"గురు వృద్ధుల్ కురువృద్ధులనేకులుండగ-----------" అనే పద్యాలు నన్నయ అక్షర రమ్యతకు నిదర్శనంగా కనిపిస్తాయి.

<u>నానా రుచిరార్థ సూక్తి నిధి:</u>
సూక్తి అనగా మంచి మాట అని అర్థం . రుచిరార్థ సూక్తి అనగా చక్కటి సూక్తులతో కూడిన మాటలు అని అర్థం. నన్నయ ఆంధ్ర మహాభారతాన్ని అనేక సూక్తులతో రసరమ్యంగా రచించారు.
<u>ఉదాహరణ</u> :
"క్షమ లేని తపసి తపమును-----"

"గతకాలము మేలు వచ్చు కాలము కంటెన్---" మొదలైన ఎన్నో సూక్తులతో నన్నయ మహాభారత రచన చేశారు.

నన్నయ్య సందర్భానుసారంగా ప్రసన్న కథా కలితార్థయుక్తి, అక్షర రమ్యత, నానా రుచిరార్థ సూక్తులతో ఆది, సభా పర్వాల ను అరణ్యపర్వం లో కొంత భాగాన్ని అనువదించి ఆంధ్రుల హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారు.